# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 16-08-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్త్రీ శక్తి పథకం పేరుతో మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు.**
2. **తెలంగాణలో పెట్టుబడుదారులకు రక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తెలిపారు.**
3. **ప్రజల ఆరోగ్యదాయక జీవనానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.**
4. **తెలంగాణలో ఈ ఏడాది 6 లక్షల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తికి చర్యలు చేపట్టినట్లు మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.**
5. **శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని ఈరోజు దేశ వ్యాప్తంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.**

===========================

ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్త్రీ శక్తి పథకం పేరుతో మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని నిన్న ప్రారంభించారు. అనంతరం మంత్రులు పలు జిల్లాలో ఈ పథకాన్ని ప్రారంభించారు. అనకాపల్లిలో హోంమంత్రి వంగలపూడి అనిత, శ్రీకాకుళం సింగుపురంలో మంత్రి కె.అచ్చెన్నాయుడు, పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో మంత్రి జి.సంధ్యారాణి, విజయనగరంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విశాఖపట్నంలోని మద్దిలపాలెంలో మంత్రి అనగాని సత్య ప్రసాద్, తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో మంత్రి కందుల దుర్గేష్, పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు, ఏలూరులో మంత్రి కొలుసు పార్థసారథి, బాపట్ల జిల్లా చీరాలలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ప్రకాశం జిల్లా ఒంగోలులో మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, నెల్లూరులో మంత్రి పి.నారాయణ, కర్నూలులో మంత్రి టి.జి. భరత్, తిరుపతిలో మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో మంత్రి ఎస్.సవిత, అనంతపురంలో మంత్రి పయ్యావుల కేశవ్, నంద్యాలలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, కడపలో మంత్రి ఫరూఖ్ ఈ పథకాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా గుంటూరు జిల్లా తెనాలిలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ..

-వాయిస్.. 31 సెకన్లు

---------------------------

హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతోమంది పాత్ర ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్  హైటెక్స్ లో 3 రోజుల పాటు సాగనున్న క్రెడాయ్ ప్రాపర్టీ షోను ముఖ్యమంత్రి నిన్న ప్రారంభించారు. పెట్టుబడుదారులకు రక్షణ కల్పించడమే కాకుండా లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత తనదని ముఖ్యమంత్రి పేర్కొంటూ...

..వాయిస్.. 34 సెకన్లు

-----------------------------

ప్రజల ఆరోగ్యదాయక జీవనానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య శాఖా మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇందులో భాగంగా రాష్ట్ర స్థాయిలో 86 కోట్ల రూపాయలతో 5 ఆహార నాణ్యతా పరీక్షా కేంద్రాల్ని సిద్ధం చేస్తున్నామని తెలిపారు. వీటిల్లో తిరుమల, విశాఖలలో ల్యాబొరేటరీ నమూనాల పరీక్షల కేంద్రాలను మరో నెల రోజుల్లో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుంటూరు జీజీహెచ్, తిరుపతిలో రాష్ట్ర స్థాయి ఫుడ్ ల్యాబొరేటరీలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు వివిధ దశల్లో  ఉన్నాయన్నారు. కర్నూలులో ఇప్పటికే ప్రాంతీయ ఫుడ్ ల్యాబొరెటరీ ఉందని,  దీని స్థాయిని పెంచి కొత్తగా భవనాన్ని నిర్మిస్తామని పేర్కొన్నారు.

-----------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపించడమే తన కర్తవ్యమని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళంజిల్లా వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమంలో గత రాత్రి ఆయన పాల్గొని మాట్లాడారు. రాజకీయాలు, వ్యాపారం, సాహిత్యం, శాస్త్రం, రక్షణ దళాలు ఇలా అన్ని రంగాల్లోనూ శ్రీకాకుళం జిల్లా ప్రతిభావంతులను అందించిందని  తెలిపారు. జిల్లాలో విమానశ్రయం, పెద్ద పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు తీసుకురావడానికి సంకల్పించామని కేంద్రమంత్రి వివరిస్తూ..

వాయిస్.. 32 సెకన్లు

-----------------------------

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న ఢిల్లీలోని ఎర్రకోట నుంచి జాతినుద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రసంగంలో అనేక విషయాలను తెలియజేశారు. రైతుల సాధికారతకు స్వదేశీ ఉత్పత్తులను పెంచడం, లక్ష కోట్ల రూపాయలతో ప్రధానమంత్రి వికసిత భారత్ రోజ్‌గార్ యోజన, శత్రువుల చొరబాటును నిరోధించేందుకు సుదర్శన చక్ర వంటి నిర్ణయాత్మక అంశాలను ఎర్రకోట వేదికగా ప్రధాని ప్రకటించారు.

కాగా.. ప్రధానమంత్రి ప్రసంగంపై ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం రూపొందించిన ప్రత్యేక కార్యక్రమం ఈ ఉదయం పది గంటల 20 నిమిషాలకు ప్రసారమవుతుంది.

-----------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ రాజ్‌భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గత రాత్రి  "ఎట్ హోం" కార్యక్రమం నిర్వహించారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ దంపతులు ఆహ్వానితులకు తేనీటి విందు ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి, ఉప ముఖ్యమంత్రి కె. పవన్

కల్యాణ్ దంపతులతో సహా పలువురు ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

మరో వైపు తెలంగాణలోని హైదరాబాద్ రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఏర్పాటు చేసిన తేనీటి విందుకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.

---------------------------

తెలంగాణలో ఈ ఏడాది 6 లక్షల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తికి చర్యలు చేపట్టినట్లు మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 33 జిల్లాల్లోని 26 వేల 326 నీటి వనరుల్లో 93 కోట్ల 62 లక్షల రూపాయలతో... 84 కోట్ల 62 లక్షల చేప పిల్లలు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలుపుతూ..

...వాయిస్..30 సెకన్లు

---------------------------

శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని ఈరోజు దేశ వ్యాప్తంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ప్రతి ఏడాది శ్రావణ మాసం కృష్ణ పక్షంలో వచ్చే అష్టమి తిథి రోజున ఈ పండుగ నిర్వహిస్తారు. కృష్ణాష్టమిని గోకులాష్టమి ...., అష్టమి రోహిణి ..., శ్రీ కృష్ణ జన్మాష్టమి ...., శ్రీ కృష్ణ జయంతి అని కూడా పిలుస్తారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని మధురా నగరం శ్రీ కృష్ణుని జన్మ భూమిగా పురాణాలు పేర్కొంటున్నాయి. కృష్ణాష్టమి పురస్కరించుకుని ఈ రోజు దేశ వ్యాప్తంగా అన్ని ప్రధాన దేవాలయాలలో ప్రత్యేకించి మధుర నగరంలోని శ్రీ కృష్ణ ఆలయంలో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా.... వీధులలో ఉట్లు కట్టి లాగడం ఈ పండుగలోని మరో ప్రత్యేక అంశం.

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 125వ సంచిక ఈనెల 31వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది."మన్ కీ బాత్" కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు ఈనెల 29వ తేదీ సాయంకాలం వరకు పంపవచ్చు.

---------------------------

మాదకద్రవ్య రహిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు యువతకు అవగాహన కల్పిస్తూ, ఈ పోరాటాన్ని 'ప్రజా ఉద్యమం'గా మార్చాల్సిన అవసరంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తూ.. 'జాతీయ మాదక ద్రవ్య రహిత కార్యక్రమాన్ని' నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం, అక్రమరవాణాలను అరికట్టడం, నివారణ మార్గాలను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను చేపడుతోంది. మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల పెరుగుతున్న సవాళ్లను పరిష్కరించడానికి దేశవ్యాప్తంగా నివారణ, చికిత్స, పునరావాసంపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం.

---------------------------

భారతరత్న మాజీ ప్రధాన మంత్రి అటల్ బీహారి వాజ్ పేయి వర్ధంతి ఈరోజు, ఆయన 1925 డిసెంబరు 25వ తేదిన మధ్యప్రదేశ్లోని గ్వాలియర్లో జన్మించారు. భారత ప్రధాన మంత్రిగా దేశానికి సేవలు అందించారు. దేశానికి అందించిన సేవలకు గుర్తింపుగా ఆయనను భారతరత్న పురస్కారంతో కేంద్ర ప్రభుత్వం 2015లో సత్కరించడంతో పాటు ప్రతిఏటా ఆయన జన్మదినం రోజైన డిసెంబరు 25వ తేదిన జాతీయ సుపరిపాలన దినోత్సవంగా నిర్వహిస్తోంది.

-----------------------------

దక్షిణ ఒడిషా, ఉత్తరాంధ్రప్రదేశ్ ప్రాంతాలలో అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్లో రానున్న 3 రోజులపాటు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి తెలియజేశారు.

=====================